నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 13, మార్చి, 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, (సూర్య బ్యూరో): పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

2లో..

## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




ఖమ్మం, (సూర్య బ్యూరో): మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ట్రైనీ ఐపిఎస్ మౌనిక, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, జిల్లా బాలల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు భారతీయ రాణి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్స్, సఖీ కేంద్రం సిబ్బంది, ఉమెన్ ఎంపవర్మెంట్ హబ్ సిబ్బంది, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. కేజీబీవీ విద్యార్థులు, ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు హాజరై విజయవంతం చేశారు.

2లో..








## బిజెపి అరాచక ప్రభుత్వాన్ని

# గద్దె దింపాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- దొండ పాటిని పార్టీలోకి ఆహ్వానించిన పువ్వాళ్ళ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి లాంటి మతతత్వ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. డి. సీ సీ బి.చైర్మన్ నాయకులు దొండపాటి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మంగళవారం ఆయనకు దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా రంజక పథకాలకు ఆకర్షితులులై కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి పదేళ్లు అధికారనెక్కిన బిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పారని ప్రజా సంక్షేమాన్ని కోరుకున్న నాయకులు నేడు పార్టీల్లో క్యు కడుతున్నారని తెలియాజేశారు.

వివరాలు 2లో..



## అడవి పంది అడ్డురావటంతో

# ఆటో పల్టీ

### 8 మందికి గాయాలు. చికిత్స పొందుతూ కూలీ మృతి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : పొట్ట కూటి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్తున్న కూలీలు... తెల్లవారు జామున ఆటో కు అడవి పంది అడ్డురావటంతో తప్పించే క్రమంలో ఆటో పల్టీ కొట్టి వ్యవసాయ పొలాలలో పడిందె.8 మందికి తీవ్ర గాయాలు కాగా...ఒకరు చికిత్స పొందుతూ మహిళ కూలీ మృతి చెందింది.

వివరాలు 2లో..



## మోడల్ స్కూల్ విద్యార్థునుల

# అగసాట్లు

- విద్యార్థుల పట్ల హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం
- హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్
- హాస్టల్ ని పరిశీలించిన బుక్కా కృష్ణవేణి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేసారు. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని మోడల్ కళాశాల అనుబంధ హాస్టల్ నందు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని బాలికలు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల సభ్యుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

2లో..

## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో 40 మంది ఉత్తమ మహిళా ఉద్యోగులకు సత్కారం చేయడం జరిగింది. డ్రాయింగ్, రంగోలి, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ లో ఫస్ట్ వచ్చిన కేజీబీవీ, ఎస్సీ వెల్ఫేర్, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల విద్యార్థులకు, బాలాసదన్ పిల్లలకు మెరిట్ సర్టిఫికెట్స్ మెమొంటోలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ మాట్లాడుతూ, మహిళలకు ఉన్నటువంటి చట్టాలు, హక్కులు గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశించి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రైనీ ఐపీఎస్ మౌనిక మాట్లాడుతూ, ఆడపిల్లలపై ఎలాంటి వివక్ష చూపించవద్దని, ఇంట్లో పిల్లల ప్రవర్తన పట్ల తల్లితండ్రులు అవగాహన కలిగి, పూర్తి జాగ్రత్తగా ఆడ పిల్లలను గమనిస్తూ వాళ్లను సక్రమమైన మార్గంలో పయనించేటట్లు చూడాలని తెలియజేశారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 10273 దరఖాస్తులు ధరణిలో పెండింగులో ఉండగా, మొత్తం 4180 దరఖాస్తులు పరిష్కరించినట్లు, ఇందులో 2496 దరఖాస్తులు ఆమోదించగా, 1684 దరఖాస్తులు తిరస్కరణ కు గురయినట్లు తెలిపారు. మిగులు పెండింగు దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో రికార్డులు ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తుకు ఇసి వుండాలన్నారు. లింక్ డాక్యుమెంట్లు పరిశీలించాలన్నారు. తొలగింపు ఉత్తర్వులకు డాక్యుమెంట్లు, స్పీకింగ్ ఆర్డర్లు, వివరణలతో సమర్పించాలన్నారు. టీఎం-33 మాడ్యూల్ కు సంభందించి దరఖాస్తులు మొదటగా పరిష్కరించాలని, మాడ్యూళ్ల ప్రకారం దరఖాస్తుల పరిష్కారం సులువవుతుందని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహసీల్దార్లు, ధరణి ఓఎస్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపాలి




మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఘోర పరాజయం పొందిన బీఆర్ఎస్ తన ఉనికి చాటుకోవడానికి బిజెపి తో కలిసి చీకటి ఒప్పందం చేసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. మోడీ కూడా ఎన్నో హామీలు ప్రకటించారని బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటీలు, పసుపు బోర్డు వంటి ఎన్నో హామీలు ఇచ్చారని పదేండ్లు గడుస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని అన్నారు. ఉన్న సంపదను బడా పారిశ్రామికవేత్తలకు దోచి పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని ఆరోపించారు. బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలను ప్రజలు పసిగట్టి కేంద్రంలో కూడా కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సి పొట్లా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చి మళ్ళీ ఓట్లు అడగాలనే ఉద్దేశంతో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క ముందుకు పోతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ల సారథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, ఇంప్లిమెంటేషన్ కమిటి సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా, కిసాన్, మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య,మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటా బాబా, కార్పొరేటర్లు చావా నారాయణరావు గారు, కమర్తపు మురళి, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిశోర్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, మద్ది వీరారెడ్డి,గడ్డం వెంకటయ్య, ఏలూరి రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అడవి పంది అడ్డురావటంతో ఆటో పల్టీ

మొదటి పేజీ తరువాయి



వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం లోని కిష్టాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు రోజు మిర్చి వేరేందుకు ఆటోలలో వెళ్తుంటారు. రోజు మాదిరి గానే ఏపీ లోని కృష్ణ జిల్లాలో పెనుగ్రంచిప్రోలు గ్రామం కు మిర్చి వేరేందుకు ఆటో లో బయలుదేరారు. నేలకొండపల్లి మండలం లోని సుర్దేపల్లి-రామచంద్రాపురం గ్రామాల మధ్య కు రాగానే అడవి పంది రోడ్డు దాటుతూ అడ్డుగా వచ్చింది. దీంతో ఆటో డ్రైవర్ అది తప్పించే ప్రయత్నంలో ఆటో పల్టి కొట్టింది. ఆటో వ్యవసాయ పొలాల్లో పడింది. అందులో ప్రయాణిస్తున్న కూలీలు కందుల నరసమ్మ (48), సునీత (32),దార్ల రాధమ్మ (58), నాగమ్మ (60),పి ఆరోగ్యమ్మ (50),కొత్తపల్లి జ్యోతి (35 ),పి పార్వతి (42 )లకు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ దార్ల నాగేశ్వరరావు (42) లకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా క్షేత్ర గాత్రులను సమాచారం అందుకున్న కిష్టాపురం గ్రామస్తులు ఆటోల ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరికి ప్రథమ చికిత్స చేయించారు. హాస్పిటల్ లో సరిపడా సౌకర్యాలు లేక ఓ బాధితురాలిని కుర్చీలో కూర్చోబెట్టి సెలైన్ బాటిల్స్ ను ఎక్కించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు హాస్పటల్ వైద్య అధికారులు తీరుపై మండిపడ్డారు. కాగా బాధితులలో పి.పార్వతి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. నేలకొండపల్లి పోలీసులు ఘటన స్థలం కు చేరుకొని వివరాలు సేకరించారు. క్షేత్రగాత్రుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహం కు పోస్టుమార్టం నిర్వహించారు. కాగా ఈ ప్రమాద ఘటన పై కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి ఆరా తీశారు.







## మోడల్ స్కూల్ విద్యార్థునుల అగసాట్లు



మొదటి పేజీ తరువాయి

హాస్టల్ లో 85 మంది విద్యార్థినులలో కేవలం రోజుకు రెండు కేజీల కూరగాయలు మాత్రమే వాడుతున్నారని అలాగే హాస్టల్ నందు చికెన్ పెట్టి నాలుగు నెలలు దాటిందని కోడుగుడ్డు సంవత్సరం గడిచిందని విద్యార్థినులు వాపోయారు. హాస్టల్ గదులు స్లాబ్ పెచ్చుకలు ఊడి పడుతున్నాయని హాస్టల్ వార్డెన్ కు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవట్లేదని అందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని మెనూ ప్రకారం పెట్టమని అడిగితే ఉంటే ఉండండి వెళ్తే వెళ్ళండి అంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని బెజవాడ సాయి శేషుకు విద్యార్థులు సమస్యలు వెళ్ళబుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బుక్కా కృష్ణవేణి హాస్టల్ ను పరిశీలించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసించేందుకు దూర ప్రాంతాల నుండి వచ్చిన బాలికల పట్ల నిర్లక్ష్యం తగదని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు కచ్చితంగా ఉండాలని ఆమె అన్నారు. హాస్టల్ విద్యార్థునుల సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని బాధ్యతారాహిత్యంగా విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారుల దృష్టి సారించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవ్య,భవాని, సాహితీ, సుప్రియ, కావ్య పాల్గొన్నారు.







# ప్రమాదకరంగా ఉన్న గొయ్యికి మరమ్మత్తులు

- ఎమ్మెల్యే చొరవ యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు

- ఎమ్మెల్యే రాగమయికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు







పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

భవన్న పాలెం గ్రామంలో ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టుకి రోడ్డు మధ్యలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రమాదకరంగా ఉన్న గొయ్యికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవతో మోక్షం లభించింది. పెనుబల్లి మండలం భవన్నపాలెం గ్రామంలో గూడెం, లంకపల్లి గ్రామాలను కలిపే ప్రధాన రహదారి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కల్వర్టుకి గతంలో భారీ గొయ్యి ఏర్పడింది. ప్రమాదాలు జరుగుతున్న కొన్ని సంవత్సరాలుగా గొయ్యిని పూడ్చేందుకు అధికారులు నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలు వినిపించాయి. మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక ప్రజానీకం ఎంత మొరపెట్టుకున్నా నాడు అధికారులు, పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదనవ్యక్తం చేస్తూ.. నేడు ప్రమాదకరంగా ఉన్న గొయ్యి సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు తీసుకెళ్లడంతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారని తక్షణమే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టడంతో ఎమ్మెల్యే రాగమయికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే రాఘమయి దయానంద్‌కు కృతజ్ఞతలు

-నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ కు వియం బంజర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో కొత్తగూడెం రోడ్డులోని వీధిలో రూ. 10 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులలతో 12 అడుగుల వెడల్పు, 175 మీటర్ల పొడవుతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తూ నిధులు మాంజూరు చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగా వెంకటేశ్వర్లు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, వంగా విజయ కుమారి, పొట్రూ వెంకటేశ్వర్లు, చీపు నరసింహారావు, భూక్యా రాజబాబు, ఆచంటి పుల్లారావు, నాగు బండి ప్రభాకర్, మిట్టపల్లి బాలాజీ, బుక్య పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వీప్ కార్యాచరణ పక్బందీగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో):

జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణీ చేయాలని, అట్టి పత్రాలపై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలని అన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది



లేనిది పరిశీలించాలని అన్నారు. టీ షర్ట్స్, ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టటాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి

-వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



ఖమ్మం, (సూర్య బ్యూరో)

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్పరెన్సులో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, మీనన్, రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శిస్తూ.. ఓదారుస్తూ..

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన**

**- కూసుమంచిలో హాఫీజ్ ఉద్దీన్ ఇంట రంజాన్ దీక్ష్కా పరులతో ముచ్చట**



**కూసుమంచి:సూర్యమేజర్ న్యూస్:**

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలం లో మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి ఇళ్లకు వెళ్లి పరామర్శించి.. ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకన్ గూడెంలో కంచర్ల ఉప్పమ్మ, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి, బొబ్బా అచ్చమ్మ, బయ్య నాగలక్ష్మి, ఎస్కే యాకూబ్ బీ లను పరామర్శించారు. ఆ తర్వాత గట్టుసింగారం, జుజుల్ రావుపేట





గ్రామాల్లో పలువురి ఇళ్లకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సత్యనారాయణ రాజు, దాట్ల వెంకన్న, పడిశాల సక్కుబాయి, వెంకటి, నాగమ్మ, శ్రీరాముల నీలమ్మ ల ఆరోగ్య పరిస్థితిని అడిగారు. అనంతరం లింగారం తండా లో వడిత్యవెంకటరాం ను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడోద్దని.. అండగా ఉంటామని అభయమిచ్చారు.

**రాజీవ్ గాంధీకి నివాళి..ముస్లింలతో మాటామంతీ**

కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు హఫీజుద్దీన్ నివాసానికి వెళ్లారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా.. తొలి రోజా (ఉపవాసం) దీక్షను చేపట్టగా శుభాకాంక్షలు తెలిపారు. మసీద్ కమిటీ పెద్దలు, ముస్లింలతో ముచ్చటించారు. ఎలాంటి







ఆటంకాలు లేకుండా.. ప్రశాంతంగా ఉపవాస మాసం గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు లింగారెడ్డి భీష్మాచారి, సూర్యనారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, బెల్లంపల్లి లక్ష్మీకాంతమ్మ, రవీందర్, కంచర్ల నరేందర్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి, సుధీర్ రెడ్డి , శ్రీనివాసరెడ్డి, మల్సూరు, కనతారు నాగయ్య, నాగండ్ల నరసింహారావు, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు

**-ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా వైరా రిజర్వాయర్ సాగునీరు త్రాగునీరు అనుసంధానం కోసం సీతారామ ప్రాజెక్టు కాలువకు 100 కోట్లు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ఈ పనులను ప్రారంభించేందుకు వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద బుధవారం రోజు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయుచున్నారని ఎమ్మెల్యే తెలిపారు . వైరా రిజర్వాయర్ కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నింపటం వలన ఈ ప్రాంత రైతులకు సాగునీరు 12 మండలాలకు త్రాగునీరు అందుతుందని తెలిపారు. రిజర్వాయర్ ఆనకట్ట వద్ద శంకుస్థాపన సభ స్థలాన్ని ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా రిజర్వాయర్ను అనుసంధానం చేయడంతో నిత్యం రిజర్వాయర్ కు పూర్తిస్థాయి నీటిమట్టం ఉంటుందని తెలిపారు ఈ ప్రాంత రైతుల కల సాకారం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా నాయకులు దాసరి డానియల్





వెంకట నర్సిరెడ్డి,బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ , కట్లారంగారావు,కట్ల సంతోష్, పమ్మి అశోక్, మచ్చాబుజ్జి, సీతరాములు,దొడ్డ పుల్లయ్య, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆర్థిక సహాయం



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

2000 సంవత్సరం బ్యాచ్ కి చెందిన భూక్య లోక్‌చంద్ ఈ ఏడాది ఫిబ్రవరి 4న అనారోగ్యంతో మరణించాడు. తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు పోలీస్ అధి కారులు మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలబడి తమవంతు సహాయంగా 2,27,000 రూపాయల చెక్ ను మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులు మీదగా లోక్‌చంద్ సతీమణి జ్యోతి కి చెక్కును అందజేశారు.

# ఉత్తమ అంగన్‌వాడీ అయాకు సన్మానం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి12 ) కారేపల్లి మండలంలో కారేపల్లి-1 అంగన్‌వాడి సెంటర్ అయాగా పని చేస్తున్న ఎల్.ప్రమీల ఉత్తమ అయాగా సన్మానం అందుకున్నారు.

మంగళవారం ఖమ్మంలోని భక్తరామదాస కళాక్షేత్రంలో జరిగిన మహిళ దినోత్సవంలో ఖమ్మం మేయర్ పునకొల్లు శ్కెలజా చేతుల మీదిగా సన్మానం అందుకున్నారు. ఈసందర్భంగా కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణి మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్‌లో ఉత్తమ సేవలు అందించినందుకు కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని కారేపల్లి-1 సెంటర్ ఆయా ప్రమీల,కామేపల్లి మండలపరిధిలోని గోవింద్రాలా4 సెంటర్ టీచర్ వీ.జ్యోతిలు ఉత్తమ సన్మానం అందుకున్నారని తెలిపారు.సన్మాన గ్రహితలను సీడీపీవో అభినందించారు.

# పారా మిలటరీ బలగాలతో పోలీస్ కవాతు





**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కేంద్ర పారా మిలిటరీ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రం లోని వైరా పట్టణంలో శాంతినగర్ నుంచి పాత బస్టాండ్ మీదగా మధిర రోడ్డు వరకు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు మాట్లాడుతూ నియోజకవర్గం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పారా మిలటరీ బలగాలు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు ప్రజలు స్వేచ్ఛ గా ఓటు వేసేందుకు మేమున్నాం అంటూ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు ప్రజలు రాజకీయ పార్టీలు నేతలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కేంద్ర మిలిటరీ బలగాలు వైరా పోలీసులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

**- సోయం కన్నారాజు**

**- వలస ఆదివాసీ సమస్యలపై జిల్లా స్థాయి సమావేశం**




ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చి 30 సంవత్సరాలుగా ఇక్కడే స్థిర నివాసం ఉంటున్న ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికేట్ ఇవ్వాలని తొమ్మిది తెగల సమన్వయ కర్త సోయం కన్నరాజు కోరారు. ఆదివాసీ జీవన విధానం అధ్వర్యంలో స్థానిక కొమరం భీమ్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశం లో ఆయన ముఖ్యతిది గా హాజరై మాట్లాడారు. వీరిపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని, దీనిమూలం గా వారు రెండోవ తరగతి పౌరులుగా అవమానం చవిచూస్తున్నా రని అవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా పోడు సాగుచేస్తుంటే ప్రభుత్వం వీరికి హక్కు పత్రాలు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తుం దన్నారు. వీరి గ్రామాలకు నేటికీ ఎలాంటి గుర్తింపు లేకుండా సమస్యలతో సతమతం అవుతునారని గుర్తుచేశారు. ఆదివాసీలు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పి. క్రాంతి, ఆదివాసీ జీవన విధానం నాయకులు సోయం బాబూరావు, హేతువాద సంఘం మూడు జిల్లాల ప్రాంతీయ అద్యక్షులు నబీ సాహెబ్, తాటి రవి, కట్టం కొసయ్యా, మడవి ఇడమ, వెట్టి భీమయ్య, పాల్గొన్నారు.

# ఓటు హక్కు పై అవగాహన...




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఓటరు చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఎస్విఈఈపి- 20204 పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ ప్రత్యేక అధికారి పాల్గొని పలువురు మహిళలతో ముగ్గుల కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని, కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఓటు హక్కును రద్దు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో నిపక్షపాతంగా నిజాయితీగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాదర్ మీయా, ఏపీవో ప్రమీల, సెర్ఫ్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# టిఎస్పీటిఏ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గా రజియా బేగం నియామకం




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి జిల్లా టిఎస్పీటీఏ నూతన జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎండి.రజియా బేగం,టియస్పీటీఏ రాష్ట అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు సయ్యద్ షౌకత్ అలీ, పిట్ల.రాజయ్యలు నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు యండి.లాల్ మహమ్మద్ మంగళవారం రజియాకి అందజేసారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రజియా మాట్లాడుతూ తన పై విశ్వాసం ఉంచి ఉపాధ్యాయులకు సేవలందించే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.భద్రాద్రి జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలోని మహిళాఉపాధ్యాయ సమస్యలపైన రాజీలేని పోరాటాన్ని చేస్తానని, జిల్లాలో టిఎస్పీటీఏ బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తామని, ఎల్లవేలల మహిళా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. అనంతరం లాల్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్ రద్దు పరచి ఓపిఎస్ అమలు పరచాలని, పీఆర్సీలో ఎస్ఎ, ఎస్జీటీ వేతన వ్యత్యాసాన్ని సరిచేయాలని, ప్రాథమిక పాఠశాలలో అమలు పరుస్తున్న ఎఫ్.ఎల్.ఎన్ రద్దు చేయాలన్నారు. విద్యార్థులు నష్టపోకుండా వేసవి సెలవుల్లో నే ఎస్జిటి ఉపాధ్యాయులకు టెట్ తో సంబంధం లేకుండా ప్రమోషన్ బదిలీలు చేపట్టాలని, పెండింగ్ పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, అన్ని పాఠశాలలో సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని, ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని కోరారు. జూనియర్ లెక్చరర్స్ పదోన్నతులలో దామాషా పద్ధతి ప్రకారం ప్రైమరీ ఉపాధ్యాయులకు 30% పోస్టులు కేటాయించాలి, భద్రాద్రి జిల్లాలో పదోవతరగతి నూతన మూల్యంకన సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం చెల్లించాల్సిన నాలుగు డీఏ లు, పెండింగ్ బిల్స్ అన్నీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.హెచ్.జవహర్ బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కె.మంగా తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సమస్యలు పరిష్కరించాలి



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- రజకులకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ రాంబాబు కోరారు. మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జిల్లా రజక సంఘం కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా రజక సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామంలో రజకుల డిమాండ్ల నెరవేర్చాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన రజకులకు రూ 3000 లు పెన్షన్ ఇవ్వాలని, వ్యక్తిగత రుణాలు రూ 5లక్షలు ఇవ్వాలని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని, రజకులపై దాడులు దౌర్జన్యాల హత్యాచారాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, ప్రభుత్వ సంస్థలు వైద్యశాల, పోలీస్, విద్యా శాఖ, దేవాలయాల్లోని పోస్టులకు రజకులతోనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిటికెన మసలయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి సోమయ్య, మండల ఇన్చార్జ్ సాలికోల శివకుమారి , జిల్లా మండల సంఘం సభ్యులు, పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..







దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్)- మీ ఎమ్మెల్యే.. మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలోని నాచారం, మంగాపురం, ముష్టిబండ, ముద్దుల గూడెం, మర్రిగూడెం, గణేష్ పహాడ్, గ్రామాలలో మంజూరైన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, చెక్కులను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం ఇంటింటికి తిరిగి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెళ్లి లబ్ధిదారుల యోగక్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేస్తూ మంజూరైన చెక్కులను పంపిణీ చేసుకుంటూ వెళ్లారు. మీ ఎమ్మెల్యే మీ ఇంటి కానే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిత్యం ప్రజల్లోనే ప్రజలతోనే ఉండాలని మంచి ఉద్దేశంతో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తూ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఈ దిశలోనే ఎమ్మెల్యే జారీ పర్యటించిన గ్రామాలలో గ్రామాల మహిళలు మంగళహారతులతో ఆహ్వానిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ నరేష్, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధర్ రావు, మండల నాయకులు ఎర్రా వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ ప్రారంభ శుభాకాంక్షలు తెలిపిన వేద పండితులు విజయ మారుతి శర్మ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - సోమవారం రంజాన్ నెలవంక దర్శనమివ్వడంతో మండలంలో ఉన్న ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ మాస ఉపవాస దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ వేద పండితులు, కుల మతాల అతీత అఖండులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత, బ్రహ్మశ్రీ శ్రీ కామవరపు విజయ మారుతి శర్మ మంగళవారం మండలంలో ఉన్న ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో పవిత్రంగా రంజాన్ మాసంలో చేపట్టే ఉపవాస దీక్షలను ఒక యజ్ఞం ల ప్రారంభించి ఆకలి దప్పికలను ఓర్చి వారి ఇష్టదైవం అయిన అల్లాహ్ ఆజ్ఞ ను శిరసా వహించి విజయవంతంగా రంజాన్ దీక్షలను ప్రారంభించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# విజయ సంకల్ప సమ్మేళనానికి భారీగా తరలిన భద్రాద్రి బిజెపి శ్రేణులు




– జెండా ఊపి బస్సులను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరిగిన బిజెపి విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మంగళవారం జిల్లావ్యాప్తంగా పెద్దసంఖ్యలో బయలు దేరిన బస్సులను కొత్తగూడెం పోస్టు అఫీస్ వద్ద బీజేపీ జిల్లా కే వి రంగాకిరణ్ బీజేపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప సమ్మేళనంలో ముఖ్యఅతిధి గా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరవుతున్న నేపద్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సుమారు 2000 మంది పోలింగ్ భూత్ అధ్యక్షులు ,ఆ పై స్థాయి నాయకులు, హాజరు కావడం జరిగిందని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పోలింగ్ బూత్ అధ్యక్షులు నుండి నాయకులను అందరిని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాన్నినిర్వహించడం జరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో బీజేపీ విజయం తధ్యం అని, మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకొంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, మండల అధ్యక్షులు పోలీజు క్రాంతి కుమార్, యాదిగిరి,మహోభూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, పినపాక అసెంబ్లీ కన్వీనర్ పుణ్ణం బిక్షపతి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి,జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,ముత్యాల వెంకటేశ్వర్లు, గంగపూరి దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలతో రైతులకు ముఖముఖి





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు సమీపంలో గల రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులతో ముఖముఖ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మామిడి తోటలో వచ్చే తెగుళు ్ళ, నివారణ, అధిక ఉష్ణోగ్రత వలన పంటలలో కలిగే మార్పుల గురించి వివరించారు. మామిడి తోటలో తేనేనుంచు, పురుగు నివారణకు సోడియం, హైడ్రైడ్ దావణాన్ని పిచికారి చేయాలని, లేదా నీళ్ళతో కడగాలని తెలిపారు. ఉష్ణోగ్రతలు హెచ్చు తగ్గుల వలన పంటల ఎదుగుదల లో మార్పు కన్పిస్తుందని, వరి నాట్లు యాసంగిలో డిసెంబర్ 15 లోపు వేసుకోవాలని తర్వాత నాటటం వలన తొందరగా పొట్టకు రావడం బెరుకలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు . ప్రతి మంగళవారం రైతులు తమ పంటలకు సంబందించిన విషయాలను తెలుసుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో డి ఎ ఓ వి బాబురావు , ఎడిఎపిపి వాసవి, ఏంఏయు అన్నపూర్ణ, ఇడిఇ లు శ్రావణి, రమేష్, రెహనా, ప్రవీణ్, వంశీ రైతులు పాల్గొన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ ను సన్మానించిన మండల రేషన్ డీలర్స్

టేకులపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – నూతనంగా భాద్యతలు స్వీకరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రావును మండలం రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రామ, టేకులపల్లి మండల అధ్యక్షులు ఎం.సంతులాల్, డీలర్స్ ఎం.రాజేందర్, జి హేమచందర్, బి.భాస్కర్, ఎల్.దేవుసింగ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ విస్తరణ 50 అడుగుల వెడల్పుతో ఉండాలి



– లెఫ్ట్ పార్టీ లు డిమాండ్

ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకి కృషి తో మండల కేంద్రం అభివృద్ధి కోసం డివైండర్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు అయ్యాయని లెఫ్ట్ పార్టీ ల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ములకలపల్లి మండల కేంద్రం లో విలేకరల సమావేశం లో వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వంలో మండల కేంద్రం అభివృద్ధి కోసం రహదారులు భవనాల శాఖ నిబంధన ప్రకారం రోడ్ వెడల్పు చెయ్యాలని, కొంతమంది వ్యక్తులు తమప్రయాజనాలు కోసం అభివృద్ధి ని అడ్డుకోవటం సరియైనది కాదన్నారు. అభివృద్ధి నిరోధక చర్యలు ను అధికారులు అమలు చేయటం సరి కాదన్నారు. రానున్న రోజుల్లో వాహనాల వినియోగం, జనాభా పెరుగుదల పెరుగుతున్నదని, అభివృద్ధి విషయలో అన్ని రాజకీయ పార్టీ లు ప్రజా సంఘాలు, ప్రజా ప్రతి నిధిలు,అభివృద్ధిని అడ్డుకోవడం కాకుండా అభివృద్ధి ని స్వాగతించాలని కోరారు. ఈ అభివృద్ధి కి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవ చూపి 50 అడుగుల రోడ్ వెడల్పు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ. సిపిఎం. సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీల నాయకులు నరాటి ప్రసాద్. ముదిగొండ రాంబాబు, నూపా భాస్కర్, ఎండీ యూసుఫ్.తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు, రోడ్లు, చెరువులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పట్టణంలోని పలు సిసి రోడ్లు, డ్రైనేజీలు, చెరువుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు మంగళవారం శంకుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ వివేక్, కమిషనర్ స్వామి, మున్సిపల్ డీఈ మురళి, సిడిపిఓ కనకదుర్గ ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, పాల్వంచ సిపిఐ మండల కార్యదర్శి పూర్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తయ్య, పాల్వంచ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సిపిఐ నాయకులు సుధాకర్,గిరి, పలు వార్డుల ప్రజానికం తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ భూమి పూజ కార్యక్రమం

– పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్



ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మంజూరైన రూ 4 లక్షల సిసి రోడ్ కు మంగళవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వం లో మండలం లో మారుమూల గ్రామల అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. అదే విధంగా ఎన్నికల హామిలో ఒకటైన ఇందిరమ్మ ఇల్లు పధకాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భద్రాచలం సభలో ప్రారంబించటం పట్ల ప్రజలందరూ సంతోష పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మడకం విజయ, సెక్రటరీ జ్యోతి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కల్లూరి కిషోర్, కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్, మడకం శ్రీను, పొడియం వెంకట కృష్ణ, కుంజా రాజేష్, మడివి హరనధ్, మడకం నరసింహారావు, మడకం రవి, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా టాలెంట్ టెస్ట్‌లో బ్రిలియంట్ ప్రభంజనం

బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్) – రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ 10 వ తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా అత్యున్నత వేదికగా ఉండాలని టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్ఎఫ్ఐ 10వతరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో సారపాక బ్రిలియంట్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ లోజిల్లాలో వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థుల్లో బ్రిలియంట్ విద్యార్థులు కె సతీష్ గౌడ్ ,కె నవనీత్ కుమార్ జిల్లా మెరిట్ ర్యాంకులు సాధించడం జరిగింది. ర్యాంకులు సాధించిన విద్యార్థులను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బివిఎన్ఆర్ బహుమతులతో సత్కరించి, జరగనున్న పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు ,తలిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.




## జిల్లా జాయింట్ కలెక్టర్ ను సన్మానించిన మండల రేషన్ డీలర్స్

టేకులపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – నూతనంగా భాద్యతలు స్వీకరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రావును మండలం రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రామ, టేకులపల్లి మండల అధ్యక్షులు ఎం.సంతులాల్, డీలర్స్ ఎం.రాజేందర్, జి హేమచందర్, బి.భాస్కర్, ఎల్.దేవుసింగ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# హాల్ టికెట్ పేరుతో " ఫీ " జూలుం

**-మానసిక వేదనలో విద్యార్థులు**
**-ఫీజుల పేరుతో వేధిస్తున్న ప్రైవేటు పాఠశాలలు**
**-విద్యార్థుల్లో దిగులు... తల్లిదండ్రుల్లో గుబులు**
**-పూర్తిగా చెల్లించనీదే హాలెటిక్కెట్ ఇవ్వమని మొండికేస్తున్న స్కూళ్లు**
**-నర్సరీ టు 10వ క్లాస్ వరకు ఇదే తంతు**
**-ఫీజుల ఫీవర్ తో తల్లడిల్లుతున్న పేరెంట్స్**
**-ప్రయివేటు స్కూల్స్ పై చర్యలకు అధికారుల మౌనం**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - విద్యార్థులకు పరీక్షల సమయం సమీపిస్తుండటంతో తల్లిదండ్రులను ఫీజుల ఫీవర్ వెంటాడుతోంది. పెండింగ్ ఫీజును పూర్తిగా చెల్లించని పక్షంలో పరీక్షలు రాసేందుకు హాల్ టికెట్స్ మంజూరు చేయమంటూ విద్యార్థులు ను, వారి తల్లిదండ్రులను తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తున్నాయి ప్రయివేటు పాఠశాలలు. ఈ విద్యా సంవత్సరం చివరికి చేరడంతో పూర్తి ఫీజు రాబట్టుకునేందుకు స్కూళ్లకు ఇదే సరైన సమయం కావడంతో హాల్ టికెట్స్ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయి స్కూల్ యాజమాన్యాలు. తమ పిల్లల్ని ఉన్నతంగా చదివించాలనే సదుద్దేశంతో ప్రైవేట్ స్కూళ్లలో చేర్పించి నియంత్రణ లేని ఫీజులను చెల్లించలేక మధ్యతరగతి తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పలు స్కూళ్లలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు ప్రస్తుతం ఫీజుల వాసూళ్ళ సీజన్ నడుస్తుంది. ఫిజు చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామంటూ స్కూల్ యాజమాన్యాలు మొండికేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు చేసేదిలేక అప్పో సప్పో చేసి పూర్తిగా చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. యాజమాన్యాలకు ఫీజుల చెల్లింపు విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉన్నత వర్గాల వారికి ఇది పెద్ద సమస్యలా అనిపించకపోయినా మధ్యతరగతి వారికి ప్రైవేట్ స్కూల్లో ఫీజులు తలకు మించిన భారంగా పరిగణిస్తున్నాయి. నర్సరీ నుండి 9వ తరగతి విద్యార్థులు వారి స్కూళ్లలోనే పై తరగతికి వెళ్తున్నప్పటికీ ఎలాంటి కనికరం లేకుండా, ఇవేవో బోర్డు ఎగ్జామ్స్ లాగా కలరింగ్ ఇస్తూ పూర్తిగా చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని లేకుంటే ఎగ్జామ్స్ రాయడంలో ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరిస్తూ.. విద్యార్థులను వారి తల్లిదండ్రులను వత్తిడికి గురి చేస్తూ వారి వద్ద నుండి పూర్తి ఫీజును రాబట్టేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. క్లాసుల్లో సైతం ఫీజు కట్టని విద్యార్థులని అందరిలో నిలబెట్టి మానసిక వేదనకు గురిచేస్తు.. తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొచ్చి ఫీజు కట్టేలా ఇంటి వద్ద చెప్పాలంటూ పనిష్మెంట్ ఇస్తున్నారని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. ప్రశాంతంగా పరీక్షల రాయాల్సి సమయంలో పసి పిల్లల్లోనూ ఆందోళనను కలిగిస్తున్నాయి స్కూల్ యాజమాన్యాలు. ప్రతి తరగతి గదిలో విద్యార్థుల నుండి ఫీజు మొత్తాన్ని వసూలు చేసేందుకు క్లాస్ టీచర్లకు సైతం టార్గెట్లు విధిస్తూన్నారు. ఫీజును చెల్లించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నప్పటికీ వత్తిడికి గురిచేసి వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. హాల్ టికెట్స్ నెపంతో ఫీజుల వసూళ్లకు తెగబడుతున్న స్కూళ్ల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**-ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల చేతుల్లో విద్యాశాఖ బందీ??**

ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల చేతుల్లో విద్యాశాఖ అధికారులు బందీలు అయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి నిబంధనలు పాటించని స్కూల్ పై కూడా ప్రేమ ను ఒలకబోస్తూ చర్యలకు వెనుకడుతున్నారనే విమర్శలు లేకపోలేదు. విద్యా సంవత్సరం ప్రారంభం మొదలు ప్రైవేట్ స్కూళ్లు చేస్తున్న విద్యా దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతున్నప్పటికీ ఏ సందర్భంలోనూ అధికారులు చర్యలు తీసుకున్న సందర్భం మాత్రం శూన్యం. కొన్ని ప్రైవేట్ స్కూళ్లలో పిల్లలకు ప్లే గ్రౌండ్ కూడా లేని పాఠశాలలు, ఇరుకు గదులు, ఒకే బిల్డింగ్ లో ఐదేసి ఫ్లోర్లు... విద్యార్థులు పెరిగేకొద్ది స్కూళ్ల అంతస్తులు పెంచుకుంటూ పోవడం, అపరిశుభ్ర మరుగుదొడ్లు ఇలాంటి సమస్యలు అధికారులకు కనపడవా అని సామాజికవేత్తలు ప్రశ్నింస్తున్నారు. ఇక విద్యాశాఖ అధికారులు ఇచ్చే ఆదేశాలు, జీవోలు ప్రైవేట్ స్కూల్ లకు చిత్తూ కాగితలతో సమానం. దీనికి కారణం అధికారుల మామూళ్ల మత్తులో జోగడమేనని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల సమయంలో హాల్ టిక్కెట్ పేరుతో ఫీజుల వసూళ్లకు తెగబడుతూ... విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్న స్కూల్ యజమాన్యాలపై చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



డియర్ పేరెంట్స్,X క్లాస్ పిల్లలకు రేపటి నుండి (మార్చ్-1st నుండి) Pre-Final ఎగ్జామ్స్ జరుగును..
కావున హల్ టికెట్ తప్పని సరిగా వుండాలి..
లేనిచో ఎగ్జామ్స్ కు అనుమతించము..
చాలా రోజులనుండి మీకు ఫీజుల గురించి (మేసేజ్ /ఫోన్ కాల్స్ ల ద్వారా) చెబుతున్నాం.
హల్ టికెట్ లేని విద్యార్థులు ఇంట్లోనే ఉండగలరు.
మీ

ఇటీవల ఓ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు పంపిన మెసేజ్

## పేదల సొంతింటికల సాకారం చేస్తా

**- నియోజకవర్గంలో పేదల కాలనీలు నిర్మించిన చరిత్ర సీపీదే**
**- ప్రజాపాలన ధరఖాస్తుదారులందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరికి కృషి**
**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**
**-లబ్దిదారులకు ఇండ్ల స్థలాలు మంజూరి చేసిన ఎమ్మెల్యే**







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- పేదకుటుంబాలు కోరుకునే సొంతింటి కలను సాకారం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని పాతకొత్తగూడెంలో 807మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 75గజాల ఇండ్ల స్థలాలను మంగళవారం లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేదలు తమకు సొంతిల్లు కావాలని కోరుకుంటారని దాన్ని నెరవేర్చే భాధ్యత ప్రజా ప్రతినిధులుగా తమపై ఉంటుందన్నారు. నియోజకవర్గంలో పేదలకు ఇండ్ల స్థలాలకోసం పోరాడి అనేక కాలనీలు నిర్మించిన చరిత్ర సిపిఐదేనన్నారు. ప్రాజెక్టులు, హైవే రోడ్లు ఇతర ప్రభుత్వ నిర్మాణాల్లో ఇండ్లు కోల్పోయి నిర్వాసితులవుతున్న పేదలకు అండగా నిలబడి ప్రత్యామ్నాయ స్థలాలు, పరిహారంకోసం పోరాడి సాధించిపెట్టమని తెలిపారు. ఇందిరమ్మ గృహాలకు అనేకమంది పెదాలు ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నారని, ప్రతి దరఖాస్తుకు అధికారులు, ప్రభుత్వం న్యాయం చేయాలనీ కోరారు. పేదలకోసం పాతకొత్తగూడెంలో కేటాయించిన స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి, డిఎస్పి రహమాన్, ఎమ్మార్వో పుల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శేశాంజనేయ స్వామి, పలువురు వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం

**-సమిష్టి కృషితో సమస్యలని పరిష్కరించుకుందాం.**
**-పాల్వంచలో ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే**
**-రూ 3 కోట్ల 36 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచికంటి నగర్, మసీదు గుట్ట, చింతల చెరువు, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, బాపూజీ నగర్, నెహ్రూ నగర్, ప్రశాంత్ నగర్ కాలనీలో రూ 3కోట్ల 36 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనతికాలంలోనే ప్రతి వార్డులో రహదారుల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక రచించామన్నారు. తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజల సకల సౌకర్యాలు కల్పించేంతవరకు విశ్రమించను హామీ ఇచ్చారు. పదికాలాలపాటు అభివృద్ధిపనులు నిలిచి ఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని, అధికారులు తరచుగా పనులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ స్వామి, డీఎస్పీ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష, సిడిపిఓ, మున్సిపల్ డి ఈ, ఏ ఈ, పట్టణ ఎస్సై, ట్రాఫిక్ ఎస్ఐ, సానిటరీ ఇన్స్పెక్టర్, మిషన్ భగీరథ డి ఈ, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, ముత్యాల విశ్వనాథం, నాగ సీతారాములు, నూకల రంగారావు, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, సుధాకర్, విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, జకరయ్య, పాషా, దుర్గా మహేష్, విజయ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు పరిష్కరించాలి




**–రాష్ట్ర రైతు సదస్సులో కె పుల్లయ్య**

అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)–సమగ్ర భూ సర్వే జరిపి రైతులు ఎదుర్కొంటున్న ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పోతినేని సుదర్శన్ రావు అధ్యక్షతన నిర్వహించిన రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2011 చట్టం ప్రకారం కార్డులను ఇచ్చినప్పటికీ, పట్టా దారులకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యంగా చెల్లదు అని ఉన్నందున, ఒక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు రుణాలు, పంటల బీమా, ప్రభుత్వ పరిహారాలు, పంటల అమ్మకాలు మాత్రమే ఉపయోగపడతాయి కాబట్టి గ్రామ సభలు జరిపి ప్రతియేటా మే చివరి నాటికి కౌలు దారులకు కార్డులు ఇవ్వాలని, ప్రస్తుతం ధరణి లోని లోపాలను సవరించడానికి కొత్తగా సవరణ చట్టాలు చేయాలని కోరారు. ధరణి వెబ్‌సైట్ అమలులోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చేసిన లోపాలు అన్నీ ఒక్కొక్కటిగా బయటికి వచ్చాయన్నారు. చనిపోయిన పట్టాదారు పేరు మీద పాసుపుస్తకాలు, ఆధార్ తప్పుగా నమోదు, పాసు పుస్తకాలలో ఫొటోలు తప్పుగా ఉన్నవని, పట్టాదారు పేరు తప్పుగా ముద్రితం కావడం, వ్యవసాయేతర భూములకు (నాలా) పాసుపుస్తకాలు జారీ కావడం, ఇలా అనేక లోపాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించిన ఎంఈఓ



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –ఇల్లందు మండల స్థాయిలో 5 వతరగతి చదువుతున్న విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు మంగళవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇటీవల కాంప్లెక్స్ స్థాయిలో 1,2,3 స్థానాలు సాధించిన 7 కాంప్లెక్సుల కు సంబందించిన 21 మంది విద్యార్థులు టెస్ట్ లో పాల్గొన్నారు. మండల స్థాయిలో ఇటువంటి టెస్టులు నిర్వహిస్తూ పిల్లల ప్రతిభను గుర్తిస్తున్నందుకు టీచర్స్ హర్షం వ్యక్తం చేసారు. మండల స్థాయిలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఇంగ్లీషు తెలుగు నిఘంటువు ప్రోత్సాహక బహుమతిగా అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి టివిఆర్ఎన్ స్వామి, కార్యాలయ సిబ్బంది ఆనంద్, సురేష్, రవి,రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చికలగండి జాతర దుకాణాల ఏర్పాటుకై వేలంపాట



అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్‌న్యూస్)–మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో జరుగు జాతర పురష్కరించుకొని దుకాణాల నిర్వహణకు మంగళవారం వేలంపాట నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంపాటలో జాతరలో కొబ్బరి కాయల దుకాణం పాటను రూ.1,02,000లకు భద్రాచలంకు చెందిన రైతుల పద్మావతి, కొబ్బరిచిప్పలు ప్రోగు చేసుకొనే హక్కును రూ.35వేలకు పర్సా నాగరాజు, ఐస్‌క్రీమ్‌కూల్‌డ్రింక్ అమ్ము కొనే హక్కును రూ.1,60,000లకు ఏలూరుకు చెందిన అరవ శ్రీరామ్, లడ్డూ పులిహోర ప్రసాదం అమ్ముకొనుటకు గాను భద్రాచలంకు చెందిన దాసరి విజయలక్ష్మి రూ.16వేలకు వేలంపాటలో పాడుకొని దక్కించుకున్నారు. వీరు ఏప్రిల్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకూ జరుగు జాతర మహోత్సవంలో 5వ తేదీ నుండి 11వ తేదీ వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలను నిర్వహించుకునేందుకు గాను ఈ వేలంపాట జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

# వరాల వసంతం రంజాన్ మాసం






కొత్తగూడెం టౌన్ , సూర్య (మేజర్ న్యూస్) – మానవులందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, మనమంతా పరస్పరం సోదరులమని, ఒకరి పండుగలు మరొకరు గౌరవిస్తూ కలిసి మెలిసి జీవించాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.మంచిని మానవతా విలువలు పెంచే శిక్షణ గరిపే రంజాన్ మాసానికి స్వాగతం పలుకుతూ మంగళవారం స్థానిక రామవరం ,సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కులమతాలకు అతీతంగా కల్మషం లేని మనసులతో అందరూ కలిసి మెలిసి జ్ఞానాన్ని ఆర్జించే దేవాలయాలే పాఠశాలలని, మంచి మానవత్వమే అసలు మతం అని అన్నారు. కఠోరమైన ఉపవాసాల ద్వారా ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా అర్థం చేసుకుని సాటి వారికి సహాయం చేసే మానవతా గుణం అవర్చుకునే శిక్షణ ఇచ్చే మాసం రంజాన్ అని అన్నారు.ఉపవాసం పాటించేవారు చెడు చూడరాదని, చెడు మాట్లాడకూడదని , చెడు వినరాదని, చెడు పనులు చేయరాదని, జగడాలకు దిగరాదని అన్నారు. చిన్నారులు నమాజ్, రోజా, హజ్ జకాత్, దానధర్మాలు మనిషిని ఎలా సంస్కరిస్తాయో చక్కగా వివరించారు.ఈ సందర్భంగా చిన్నారి రంజాన్ శుభాలు యావత్ ప్రపంచం మానవ సమాజంలో సుఖసంతోషాలు, శాంతి సామరస్యాలు వెల్లివిరిసి, యుద్దాలు ,మత విద్వేషాలు సమసి పోవాలని ప్రార్థన చేసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా, టీచర్లు సరస్వతీ, విజయలక్ష్మీ, సల్మా, సినిమా, ప్రీతి, ప్రసన్న, లతీఫా, నుసరత్, షీరీషా, అనితా కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చారు....ఇందిరమ్మ ఇంటి పట్టా ఇచ్చారు...



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన సొడే వెంకటేశ్వర్లు ఎన్నికల ముందు రాహూల్ గాంధీ సభ కు మణుగూరు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, తుళ్లూరి బ్రహ్మయ్య హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల తర్వాత మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఎంపిపి ముత్తినేనీ సుజాత చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం రోజే సొడే సత్తెమ్మ కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టా అందజేసి మృతుని కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అండగా నిలిచారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ.



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 1985–86 పదవ తరగతి పూర్వ విద్యార్థులు రూ. 35 వేల విలువ గల సౌండ్ సిస్టంను మంగళవారం ప్రధానోపా ధ్యాయులు యోగిత వాణి కి అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుళ్లూరి ప్రకాష్, నక్క బోయిన వెంకటరమణ, రామదాసు, బోయపాటి సావిత్రి, గడల నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల బ్రాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ఎన్నికల బ్రాండ్ల వివరాలు బహిర్గతం చేయాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాకలోని ఎస్బీఐ బ్రాంచి వద్ద సీపీఎం నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సుప్రీం కోర్టు ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ ఎన్నికల బ్రాండ్లు వివరాలు తెలపాలని చెప్పి 26 రోజులు అయినా ఇంతవరకు సుప్రీంకు నివేదిక అందించకపోవడం సిగ్గుచేటన్నారు. సుప్రీం ఆదేశాలను బేఖాతర్ చేసిన ఎస్బీఐ చైర్మను అరెస్టు చేయాలని, ఎన్నికల బ్రాండ్లను ఎన్నికల కమీషన్ అందచేయాల్సిందేనని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి డబ్బులు పంచి గద్దెనెక్కాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం చూస్తుందని, మోడీ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బయ్యా రాము, ఎస్కె.అబీద, మరియమ్మ, మీనా లక్ష్మి, బెల్లంకొండ నాగమణి, మడకం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్లకు 5జి ట్యాబ్ లు ఇవ్వాలి

- కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- మే నెల మొత్తం టీచర్ లకు ,హెల్పర్ లకు వేసవి సెలవు ఇవ్వాలి
- మండుటెండలో కలెక్టరేట్ ఎదుట వందలాది మంది తో భారీ ప్రదర్శన, ధర్నా






కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) – అంగన్వాడి టీచర్లకు 5జి టెక్నాలజీ ట్యాబ్ ఇవ్వాలని మే నెల మొత్తం టీచర్లు హెల్పర్లకు ఒకేసారి వేసవి సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి పద్మ డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఏ జే రమేష్ జి పద్మ పాల్గొని మాట్లాడారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ఉన్న సమస్యలను పరిష్కారం చేయకుండా ,కొత్త సమస్యలను సృష్టిస్తుందని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాలకు చీపిరి కట్టలు ,వంట పాత్రలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పరిస్థితి మర్చిపోయి సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాలను ప్రవేశపెట్టడం సరైనది కాదన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేసిన సమ్మెలను పోరాటాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న వారంతా బలపరిచారని గుర్తు చేశారు. తమ అధికారంలోకి వస్తే ఈ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మర్చిపోయి కొత్త సమస్యలను తీసుకొచ్చి అంగన్వాడీ సిబ్బంది రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం యూనియన్ లతోటి చర్చలు జరిపి ఐసిడిఎస్ బలోపేతానికి ఉపయోగపడే నిర్ణయాలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు మే నెల మొత్తం టీచర్ హెల్పర్ కు ఒకేసారి సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రత వల్ల పెద్దవాళ్లే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అటువంటిది పసిపిల్లలు గర్భిణీలు బాలింతలు ఈ ఎండలు తీవ్రతను ఎలా భరించగలరని ప్రశ్నించారు. పనిచేయని ఫోన్ ఇచ్చి రకరకాల యాపులు ఇన్స్టాల్ చేస్తూ పని భారాన్ని పెంచుతున్నారని, ఫోన్లు పనిచేయక పని ఒత్తిడి భరించలేక అంగన్వాడీ సిబ్బంది అనారోగ్యాలకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దగ్గర ఉన్న నిధులను ఐసిడిఎస్ బలోపేతానికి ఉపయోగించాలని అంగన్వాడీ కేంద్రాల్లో చాలావరకు అద్దకేంద్రాల్లో ఉన్నాయని వాటికి పక్కా భవనాలు నిర్మించాలని మంచినీటి సదుపాయం విద్యుత్ సదుపాయం మరుగుదొడ్లు ప్రహరీ గోడలు వంటి కీలకమైన సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించకుండా బయోమెట్రిక్ విధానాలు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేయాలని చూస్తుందని సిఐటియు పేర్కొన్నది ఇప్పుడు అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న పోషకాహారం నాణ్యత సక్రమంగా ఉండటం లేదని సకాలంలో పౌష్టికాహారం రావటం లేదని ప్రభుత్వం మంచి పోషకాహారాన్ని అందించేందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు .ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే కనీస వేతనం రూ 18 వేలు ఇస్తామని, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, సమస్యలు పరిష్కారం చేస్తామని పేర్కొన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, కే సత్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పాయం రాధా కుమారి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల, జిల్లా నాయకురాలు కళావతి రాధా, సూరమ్మ, హేమలత, కృష్ణవేణి, లలిత, మరియా, అచ్చమ్మ, రమ్య, శకుంతల, సారమ్మ, ఫాతిమా, సావిత్రి, నిర్మల, భవాని, గజలక్ష్మి, పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**–జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి జి.భానుమతి**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో ఈనెల 16 వ తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ క్రమంలో యాక్సిడెంట్,సివిల్ చీటింగ్, చిట్ పన్డ్,భూతగాదాలు కు సంబంధించిన,వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగతనం కేసుల అదేవిధంగా ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్,కుటుంబ,కొట్టుకున్న కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ధైర్యం, చొరవ నేటి మహిళాలకు స్ఫూర్తిదాయకం



**–సామాజిక సేవకురాలు షేహనాజ్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి సుజాత ధైర్యం,చొరవ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని ప్రముఖ సామాజిక సేవకురాలు షేక్ షహనాజ్ ప్రశంసించారు, అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నిర్వాహకుల ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి సుజాత కి పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించారు. వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో పాటు మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందుచోట్ల తమదే పైచేయి కావాలి అనుకునే పితృ స్వామిక సమాజంలో అందుకు భిన్నంగా "వైద్యో నారాయణో హరి"ప్రత్యక్ష దేవుళ్ళు గా ప్రజలు భావించే వైద్య వృత్తిని చేపట్టి సింగరేణి హాస్పిటల్స్ లో అనస్తీషియన్ గా సమర్ధవంతంగా విధులు నిర్వహించి నేడు సింగరేణి మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారన్నారు. సింగరేణి వైద్యశాలల్లో మెరుగైన వైద్యానికి చర్యలు చేపడుతూనే పని ఒత్తిడిలో సైతం అందర్నీ నవ్వుతూ పలకరించే సుజాత ఎంతో మంది నారీ మణులకు ప్రత్యేకించి తమలాంటి వర్ధమాన స్వచ్ఛంద సేవా నిర్వహకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సయ్యద్ జమేలా బేగం, మచ్చ కళ్యాణి, కాటబోయిన మానస, తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థి నీ విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సమావేశమును మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బాలాజీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా షీ టీం ఎస్సై రమాదేవి, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, విశ్వ మాత మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య, ఎస్ఎంసి శ్రీనివాస్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చదువు చాలా గొప్పదని చదువుకున్న వారు గొప్ప మేధావులు అవుతారని ఇతరుల చేత పూజింపబడతారని గౌరవింపబడతారని సమాజంలో మంచి గౌరవముగుర్తింపు ఉంటుందన్నారు. మంచిగా చదివి పదవ తరగతిలో 100% శాతం రిజల్ట్ తెచ్చితద్వారా కన్నవారికి ఉన్న ఊరుకు మంచి పేరు తేవాలని మీ అందరికీప్రోత్సాహ బహుమతులు అందజేయబడతాయని తెలియజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ డెవలప్మెంట్ కు సహకరించిన పెద్దలను సన్మానించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో కేరింతలతో డాన్సులు నృత్యాలు పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి రాధా ఆండాలు దేవి నాగేశ్వరరావు రజియా సుల్తానా చంద్రకళ గణేష్ కృష్ణవేణి ధీరజ్ ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టే అంకెల గారడి ఊహాజనిత బడ్జెట్

**-ప్రజా డిమాండ్లను తీర్చే బడ్జెట్ కాదు**
**-ఆస్తి మూరెడు ఆశ బారెడుగా మన బడ్జెట్ ఉంది**
**-10 వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ డిమాండ్**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ ప్రజలను మభ్య పెట్టే అంకెలగారెడీ బడ్జెట్ గా, ఊహాజనిత బడ్జెట్ గా ఉన్నది తప్ప ఇది ప్రజల ఆకాంక్షలను, డిమాండ్లను తీర్చే బడ్జెట్టు గా లేదని పదో వార్డు సిపిఐ కౌన్సిలర్ మునిగడప పద్మ వెల్లడించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొని ఆమె మాట్లాడుతూ 2023 -24 అంచనా రాబడి రూ 652 .28 లక్షలు చూపించి కేవలం రూ 358 .30 లక్షల ఆదాయాన్ని మాత్రమే రాబట్టారని ఇది అంచనాలకు తగ్గట్టుగా మున్సిపాలిటీ ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో అధికారులు, అధికార ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని అధికారులను ఆమె ప్రశ్నించారు.గత రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ 400 లక్షల ఆదాయాన్ని అంచనా వేసుకొని ఒక్క రూపాయి కూడా ఆదాయాన్ని రాకట్టుకోవడంలో పాలక పక్షం విఫలమైందన్నారు .గత ఎమ్మెల్యే ,ఎంపీ, ఎమ్మెల్సీ తమ కోటలో ఒక్క రూపాయి కూడా నిధులను కేటాయించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కొత్తగూడెం మున్సిపాలిటీ కేటాయించడంలో శ్రద్ధ చూపలేదని కాస్త ,కూస్తో డిస్టిక్ మినరల్ ఫండ్, ఫైనాన్స్ నిధులు ,రాకపోతే ఒక్క రోడ్డు ,ఒక్క కాల్వ కూడా అభివృద్ధి జరిగి ఉండేది కాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు .అలాగే పట్టణ ప్రగతి ,స్వచ్ఛభారత్ నిధులు రాకపోతే ఒక్క మున్సిపల్ జనరల్ ఫండ్ నుండే కార్మికుల జీతాలు ,వేతనాలు ఇవ్వలేని పరిస్థితి కొత్తగూడెం మున్సిపాలిటీకి ఉండేదని ఆమె అన్నారు .పట్టణ ప్రజలపై భారం మోపకుండా, కొత్తగూడెం మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు .పట్టణంలోని మేధావుల నుండి విద్యావంతుల నుండి దాతల నుండి అభిప్రాయ సేకరణ చేసి ఆదాయ మార్గాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే 2023 -2024 సంబంధించిన దిన సర్ మార్కెట్, సంత టెండర్లలో జరిగిన వాస్తవ ఆదాయాన్ని గుత్తేదారుల నుండి రాబట్టడంలో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు .ఇలా అయితే మున్సిపాలిటీ ఎలా అభివృద్ధి చెందుతుందని ఆమె విమర్శించారు .కొత్తగూడెం మున్సిపాలిటీలో స్క్రాప్ వేలంవేసి విక్రయించినట్లు నాకు గుర్తుకుందని దీనికి సంబంధించిన ఆదాయాన్ని ఆదాయ పట్టికలో చూపకపోవడం అర్థమేమిటని ఆమెప్రశ్నించారు. పచ్చదనం, పరిశుభ్రత పేరుతో మొక్కలు నాటడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు వేశారని, ఇప్పుడు ఆ మొక్కలు పట్టణంలో ఎక్కడెక్కడ ఎన్ని బ్రతికున్నాయో అధికారులు లెక్క చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.మొక్కలు పెట్టే ప్రతి రూపాయి కిన్నెరసాని మంచినీళ్లకు పెట్టుంటే ఇవాళ మంచినీటి ఎద్దడి కొత్తగూడెం ప్రజలకు ఉండేది కాదన్నారు. ఈ బడ్జెట్ ఏఏ రంగాలకు ఎంత ఖర్చు పెట్టారు క్లారిటీ లేకుండా గజిబిజి గందరగోళం బడ్జెట్గా ఉందే తప్ప వాస్తవ బడ్జెట్ గా లేదని ఆమె విమర్శించారు. ఈ బడ్జెట్ పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ యం. విద్యాచందన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ 100 కోట్ల నిధులను సమీకరించేందుకు ప్రభుత్వంతో స్థానిక శాసనసభ్యులతో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు .ఇంటి పన్నులకు రాయితి ఇవ్వడం ద్వారా మొండిబకాయలను వసూలు చేసుకుని అలాగే కిన్నెరసాని మంచినీటి పంపు బిల్లులను మొండి బకాయిలు ఉంటే రాయితీ ద్వారా రికవరీ చేసుకొని దానిలో మున్సిపల్ కౌన్సిలర్ల సహకారాన్ని తీసుకొని మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మొత్తానికి రూ 62 .67 లక్షల ముగింపు ఆదాయాన్ని చూపించి అంచనాల సవరణ బడ్జెట్ను ఆమోదించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీ శేషాంజన స్వామి, డి ఈ రవి, మేనేజర్ సత్యనారాయణ, ఏఈలు రాము సాహితి, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

**ఇల్లందు ఎమ్మెల్యే కు ఐఎఫ్టియు వినతి.**



ఇల్లందు టౌన్ సూర్య,(మేజర్ న్యూస్) - గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ మంగళవారం ఇల్లెందు మండలం మిట్టపల్లిలో సిసి రోడ్ల శంకుస్థాపనకు హాజరైన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జటంగి వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణిమాట్లాడుతూ గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ జీతాలను తక్షణమే చెల్లించే విధంగా చూడాలని అక్కడున్న ఇల్లందు ఎంపీడీవో దస్సింగ్ ను ఎమ్మెల్యే కోరం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సూర్ణపాక నాగేశ్వరరావు, యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్,నాయకులు తిరుపతి,ప్రదీప్,రమేష్, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విక్రమ్ ఆశయాలను సాధించాలి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు విక్రమ్ 31 వ వర్ధంతి సభ భద్రాద్రి కొత్తగూడెం సిపిఐఎంఎల్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ మాచర్లసత్యంలో మాట్లాడుతూ విక్రమ్ దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్మించాడని, ఆయన ఆశయాలను సాధించుటకు ప్రజలు ముందుకు రావాలని ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. హిందూ మతోన్మాదాన్ని బాగా రెచ్చగొట్టి పార్లమెంటు ఎన్నికల్లో గద్దెనక్కటానికి రాముడుని ఎన్నికల రాముడు గా ప్రచారం చేయడం దుర్మార్గమని మోడీ నిరంకుశ విధానానికి పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాస్వామి కాజులు ఏకమై ఎన్నికల్లో మోడీకి గుణపాఠం చెప్పే విధంగా ఉండాలని అన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ డివిజన్ జిల్లా నాయకులు ఆజాద్ ధర్మ పి.సతీష్ గోపాలరావు రామ్ చందర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు రైల్వే స్టేషన్ లో మౌళిక వసతులు కల్పించాలి

**-ప్రయాణికులకు రూమ్స్ ఏర్పాటు చేయాలి**
**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) - మణుగూరు రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు మౌళిక వసతులు, రూమ్స్ ఏర్పాటు చేయాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రైల్వే ఏరియా అధికారి రజినిష్ కుమార్ మీనా ను కోరారు. మంగళవారం మణుగూరు రైల్వే స్టేషన్ బొగ్గు లోడింగ్ ఏరియా లో రైల్వే అధికారులు రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవ వేదిక ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా వర్చువల్ గా ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ.85 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా శంకుస్థాపన చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైల్వే విభాగాల్లో, అన్ని రంగాల్లో ముందుకు పోవడానికి కృషి చేస్తూ, నేడు రూ.85 వేల కోట్ల పైచిలుకు ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపనలు, 10 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను, ఇతర రైలు సేవలను జెండా ఊపి ప్రారంభించి భారతదేశ ప్రజలకు అంకితం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పినపాక నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. మణుగూరు రైల్వే స్టేషన్లలో మిగిలిపోయిన మౌళిక వసతులను కల్పించి ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా రూమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పాత రూములను ఆధునికరించి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. భద్రాచలంలో కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంను దక్షిణ అయోధ్యగా పిలవబడు తుందన్నారు. భద్రాద్రి పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి దేశ నలుమూలల నుండి భక్తులు తరలివస్తుంటారని, చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం, రాముడు నడియాడిన నేల భద్రాచలం. అలాంటి రాముని దర్శించుకోవాలంటే సరైన రవాణా మార్గం లేక భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే మార్గం నిర్మించాలని గత అనేక సంవత్సరాలుగా డిమాండ్ లో ఉందని గుర్తు చేశారు. దీనిపై కేంద్రం కొంత బడ్జెట్ కేటాయించి సర్వేలు చేసి మధ్యలో నిలుపుదల చేశారని ఆయన తెలిపారు. ఆ ఫైల్స్ ను రైల్వే ఏరియా అధికారులు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సికింద్రాబాద్ రైల్వే మేనేజర్ కు పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైన్ నిర్మించాలని మెమోరాండం అందిస్తానని తెలియజేశారు. అనంతరం మణుగూరులో రైల్వే గూడ్స్ షెడ్ నిర్మాణం చేపట్టేందుకు రైల్వే అధికారులతో కలిసి స్విచ్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ లీడర్ఎం పిటిసి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చందా సంతోష్ కుమార్, కాటిబోయిన నాగేశ్వరరావు, పిరినాకి నవీన్, రైల్వే ఏరియా అధికారి రజినిష్ కుమార్ మీనా, ఇన్స్పెక్టర్ ఆఫ్ ప్రొటెక్షన్ ఫోర్స్ గిరియా, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ జేమ్స్ పాల్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్స్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారి ప్రసాద్, టి.వీరన్న, జోక్యం, శిరీష, దండురాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ కొరకు ఆమోదం తెలపడం పట్ల హర్షం

**-ముఖ్యమంత్రి, క్యాబినెట్ కు ధన్యవాదములు తెలిపిన పెండ్యాల**



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ కొరకు క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా ఆర్యవైశ్యుల చిరకాల కోరిక అయినా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ల కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో నాణమైన విద్యుత్ సరఫరాకు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్ల ఏర్పాటు






**– టిఎస్ఎన్‌పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రమేష్**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – వేసవికాలం దృష్ట్యా జిల్లాలో అన్ని కేటగిరిల విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయుటకు అభివృద్ధి పనులు చేపట్టినట్లు టిఎస్ఎన్‌పిడిసిఎల్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ చైర్మన్ అండ& మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 33/11 కెవి సబ్‌స్టేషన్లలో మణుగూరులోని రూ. 40 లక్షలతో మణుగూరులో, రూ.30 లక్షలతో గుట్టమల్లారంలో 3.15 ఎంవిఎ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చంద్రుగొండలోని పోకలగూడెం సబ్‌స్టేషన్‌లో రూ.40 లక్షలతో 5.0 ఎవిఎ ట్రాన్స్‌ఫార్మర్లను, దమ్మపేటలోని నాగుపల్లి సబ్‌స్టేషన్‌లో రూ.60 లక్షలతో 5.0 ఎవిఎ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా భద్రాచలంలోని భద్రాచలం సబ్‌స్టేషన్‌లో, కొత్తగూడెంలోని ప్రగతినగర్ సబ్‌స్టేషన్‌లో, పాల్వంచలోని ఇందిరానగర్ సబ్‌స్టేషన్‌లో ఒక్కొక్క చోట రూ.40 లక్షలతో 5.0 ఎవిఎ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయుటకు ఉన్నతాధికారుల నుండి అనుమతులు పొందడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో లోవోల్టేజి సమస్యను అధిగమించేందుకు జిల్లాలోని సబ్‌స్టేషన్లలో 65 కెపాసిటర్లతో పాటు కొత్తగా మరో 4 కెపాసిటర్లను రూ.44 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని 11 కెవి లైన్‌లో 40 కెపాసిటర్లతో పాటు కొత్తగా 8 కెపాసిటర్లను రూ.8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 26 విద్యుత్ నియంత్రికలను రూ.78 లోలతో ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాకుండా వ్యవసాయ మోటర్లకు తగిన కెపాసిటర్లను, విద్యుత్ నియంత్రికలు కాలిపోకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశంలో మందిరంలో జరిగిన వేడుకల్లో సీతాలక్ష్మీని మహిళా కౌన్సిలర్లను, మహిళా సిబ్బందిని జ్ఞాపికలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దుసుకుపోతున్నారని, మహిళా రిజర్వేషన్ ఉపయోగించుకొని మహిళలు అన్నింటా ముందుండడం చాలా గర్వించతగ్గ విషయమన్నారు. మహిళలు ఆర్థికంగా ఉన్నతస్తాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ టి.శేషాంజన్‌స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు, మేనేజర్ ఎల్‌వి.సత్యనారాయణ, టిపిఎస్ బి.ప్రభాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరభద్రాచారి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2024–25 మున్సిపల్ బడ్జెట్ సమావేశం

**– తప్పనిసరి పద్దులకు బడ్జెట్ కేటాయింపు**
**– మిగిలిన పద్దులకు సొంత నిధుల నుండి 1/1 వ వంతు నిధులు**
**– ఎమ్మెల్యే కూనంనేని, అదనపు జిల్లా కలెక్టర్ విద్యచందన**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపల్ బడ్జెట్ 2024–2025 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ అంచనాలపై మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక సమావేశము నిర్వహించారు. కొత్తగూడెం పురపాలక సంఘ కార్యాలయములో మంగళవారం జరిగిన సమావేశములో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అదనపు జిల్లా కలెక్టర్ విద్యచందన పాల్గొన్నారు. ఈ సమావేశములో ప్రధానంగా మున్సిపల్ బడ్జెట్‌పై చర్చించి ఆమోదించారు. తెలంగాణ పురపాలక చట్టం 2019, సెక్షన్ 107, సెక్షన్ 108 ప్రకారము పురపాలక సంఘం ఆదాయము నుండి జీతాలు, పొరుగు సేవల ఉద్యోగుల జీతాలు, పారిశుధ్య నిర్వహణ. కరెంటు బిల్లులు, రుణ వాయిదాల చెల్లింపులు, 10% నిధులను (పురపాలక సంఘం సొంత ఆదాయ వనరులును 15 వ ఆర్థిక సంఘం విధుల నుండి) హరిత హారం పనులను కేటాయించారు. అదేవిధముగా పై తెలిపిన తప్పనిసరి పద్దులకు కేటాయింపులు పోను మిగిలిన పురపాలక సంఘ సొంత నిధుల నుంచి 1/3 వంతు నిధులను పురపాలక సంఘములో విలీనమైన ప్రాంతాల అభివృద్ధి, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు, మైనారిటి ప్రజలు నివసించే ప్రాంతాలలో, మురికి వాడల ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం జరిగినది. తదుపరి మిగిలిన పురపాలక సంఘ నిధులను పార్కులు, వైకుంఠదామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణము, సమీకృత సమతల అభివృద్ధి నిర్వహణ, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేయడం జరిగినది. ఈ సమావేశములో వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మునిసిపల్ కమీషనర్ శేశాంజన్ స్వామి, మేనేజర్ యల్.వి.సత్యనారాయ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కే. కిరణ్ కుమార్, మునిసిపల్ డిప్యూటీ ఇంజనీర్ కే.రవికుమార్, మునిసిపల్ ఇంజనీర్ జే.సాహితీ, టౌన్ ప్లానింగ్ సూపర్వైసర్ బి.ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ కమ్యూనిటి సింగింగ్ శిక్షణా శిబిరం

**– ప్రారంభించిన జిఎం బసవయ్య**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారి ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12 వ తేదీ నుండి 16వ వరకు తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పాఠశాల విధ్యార్థులకు ఐదు రోజుల కమ్యూనిటి సింగింగ్ శిక్షణా శిబిరం ను మంగళవారం చిల్డ్రన్స్ పార్క్ లో ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ,ఆర్‌సి , సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.బసవయ్య హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో స్కౌట్స్ విధ్యార్థులకు దేశ భక్తి , నాయకత్వ లక్షణాలు, విపత్తుల సమయం లో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందన్నారు . యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కమ్యూనిటి సింగింగ్ శిక్షణా శిబిరంలో చిన్నతనం నుండే దేశ భక్తి , జాతీయ భావం




పెంపొందించేంధుకుదోహదం చేసేందుకు దేశ భక్తి మరియు జానపద గీతాలను నృత్యాలను నేర్పించటం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డివై.పిఎం, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్ కుమార్, వివిధ పాఠశాలల స్కౌట్స్ స్టూడెంట్స్ వారి స్కౌట్ మాస్టర్స్, ఎల్.గొపాల కృష్ణ, ఎస్.సుధాకర్ రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్సు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం కేసిఓఎ క్లబ్‌లో సింగరేణిసేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సేవా సెక్రటరీ మునీలా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిధిగా డి.హరిణి సత్యనారాయణ రావు , కన్వీనర్ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ,ఆర్సి కే.బసవయ్య, విశిష్ఠ అతిథిగా వై.సరస్వతి బసవయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సృష్టిలో స్త్రీ శక్తిని మించినది ఏమి లేదు అని, మహిళలు కుటుంబ పోషణలో, పిల్లల అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఆడవాళ్లు ధైర్య సాహసాలతో విపత్తులను ఎదుర్కోవాలని, మహిళా సాధికారతకు కృషి చేయాలని, స్త్రీ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని అభివర్ణించారు. ఈ రోజుల్లో మహిళలకు అన్నిరంగాలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి గృహిణులతో



పాటు పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం తో కంపెనీ వ్యాప్తంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎన్నోవృత్తి విద్యాకోర్స్ లను నిర్వహిస్తున్నది అని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణా ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని కోరారు. అనంతరం ముఖ్య అతిధి డి.హరిణి సత్యనారాయణ రావు, జిఎం(పర్సనల్)వెల్ఫేర్, ఆర్సి కన్వీనర్ కే. బసవయ్య దంపతులను సేవా సభ్యులు ఘనముగా సన్మానించారు. అదే విధముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సేవా సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సింగరేణి సేవా సమితి మహిళలు సాంస్కృతిక మరియు నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి, కన్వీనర్ కే.బసవయ్య, డి.హరిణి సత్యనారాయణ రావు, వై.సరస్వతి బసవయ్య, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, సింగరేణి సేవ కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ మునిలా, సేవ కొ–ఆర్డినేటర్స్ పుష్ప లత, రమాదేవి, హిమ బిందు, అరుణ, స్వర్ణ లత, సుజాత, యాకుబీ, కోర్సు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషి విశేషమైనది

- తెలంగాణ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ
- 10వ తరగతి టాలెంట్ టెస్ట్‌లో రాణించిన విద్యార్థులకు బహుమతులు
- జిల్లాస్థాయి టాపర్లుగా శ్రీ విద్య, త్రివేణీ, సెయింట్ జోసెఫ్ విద్యార్థులు







కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఫిబ్రవరి 26న నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ లో రాణించిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని పాత కొత్తగూడెం తెలంగాణ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అధ్యక్షత వహించారు, జిల్లాలో శ్రీవిద్య, త్రివేణి, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు వి.నయూషా, వి.హిమశ్రీ, ఎం.సాయిఅవినాష్ మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు 5 వేలు, 3 వేలు, 1500 రూపాయలు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిధులుగా తెలంగాణ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవీలత, ఇల్లందు గౌతమ్ బుద్ద బిటిఐ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రానున్న 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ టాలెంట్ నిర్వహిస్తుందనీ, విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, విద్యార్థులను మానసికంగా దృఢంగా తయారుచేసేందుకు, వివిధ రకాల టీఎస్ ఆర్జేసీ పాలీసెట్ వంటి అనేక రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా పరీక్ష నిర్వహించామనీ, జిల్లా వ్యాప్తంగా 167 పాఠశాలల నుండి 7000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారనీ తెలిపారు. సహకరించిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, పాఠశాలల ఉపాధ్యాయులు రూపా, అనోయిషీ, రవి, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం..

– సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నేతలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇల్లందు మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ (మాయ) ఆర్యవైశ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో ప్రభుత్వ క్యాబినెట్ మీటింగ్ లో ఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఆమోదిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆమోదించినందుకు మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరిశెట్టి కృష్ణ,పాబోలు మణికిరణ్,వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పుల్లూరు సతీష్,యె లుగురి మధుబాబు,సైపా రాజ శేఖర్,ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ సభ్యత కమిటీ వైస్ చైర్మన్ అప్పన ఉమాశంకర్ తదితరులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. నిరుపేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటారన్నారు.

# సిపిఎం పార్టీ 12 సంవత్సరాల పోరాటాల ఫలితమే నేడు భూ పంపిణీ.

- స్థానిక ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావుకి అభినందనలు
- కనీస సౌకర్యాలు కల్పించి పేదలను అభివృద్ధి పరచాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక పాత కొత్తగూడెంలో సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా 39 ఎకరాల భూమిలో 807 మంది పేద ప్రజలకు 75 గజాల చొప్పున ఇండ్ల స్థలం ఇవ్వడం చాలా సంతోషకరమైన అంశమని స్థానిక ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావుకి, పేదలకు అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మున్సిపాలిటీ తరపున ఏర్పాటు చేసిన భూ పంపిణీ సభలో అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 12 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా పాత కొత్తగూడెంలో పేదలకు ఇల్లు ఇవ్వాలని, డబల్ బెడ్ రూమ్ లో కట్టించాలని, ఖాళీ స్థలాలు పేదలకు పంచాలని దశల వారి ఉద్యమాలు సిపిఎం పార్టీగా చేయడం ఫలితంగా నేడు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రస్తుత స్థలంలో ఎటువంటి సౌకర్యాలు లేక లబ్దిదారులు అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని, మంచినీళ్లు, కరెంటు, రోడ్లు, కాలువలు, తదితర కనీస అవసరాలు, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యేని, ప్రజాప్రతినిధులని, ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీ స్థలంలో గృహలక్ష్మి పథకాన్ని సత్వరమే అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల సంతోషంగాఉండాలి అంటే అన్ని రకాల సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని, చేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. పేదలకు ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి సమపాళ్లల్లో ఏర్పాటు చేసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని నిజమైన అభివృద్ధి అక్కడ ఆవహించి ఉంటుందన్నారు. పేద ప్రజలు జీవితాలతో గత ప్రభుత్వాలు చలగాటమాడి అన్యాయం చేసిందని ఇండ్లు లేక పేద ప్రజలు అద్దెకి ఇళ్లల్లో ఉంటూ వేలకు వెలు డబ్బులు చెల్లించలేక, అనేక సమస్యలకు లోనై జీవితాలు అన్ని చిన్నభిన్నమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ నేతృత్వంలో అనేక నిర్బంధాలు ఎదుర్కొని జైలుకెళ్లి పోలీసుల లాఠీచార్జ్ దెబ్బలు తిని పేదలకు ఇండ్లు ఇచ్చేవరకు పోరాటాల విరమింప కుండా అహర్నిశలు కృషి చేసిన సిపిఎం పార్టీ నాయకత్వం వల్లనే ఈ భూమి పేద ప్రజలకు దక్కిందని గుర్తు చేశారు . ఇల్లు ఏర్పాటు చేసుకొని సకల సౌకర్యాలు ఏర్పాటు అయ్యేవరకు మలిదశ పోరాటాలు కూడా నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ క్రమంలో పట్టాలు అందిన పేదలతో సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం కలిసి భూమి దక్కిన ప్రాంతం మొత్తం సందర్శించడం జరిగింది. పట్టాలు చూపిస్తూ పేదలు చాలా సంతోషకరమైన సమయమని అన్నారు భవిష్యత్తులో ప్రజలకు అందరికీ అండగా సిపిఎం పార్టీ ఉంటుందని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ప్రజలకు హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ నాయకులు జునుమాల నగేష్, సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, సుజాత, సుగుణ, రామా, బన్సీలాల్, వేణు, లక్ష్మి, రోజా, రామక్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ ఎలక్ట్రిషియన్ సుధాకర్ మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని అమ్మగూడెం కు చెందిన ప్రవేట్ ఎలక్ట్రిషియన్ అడపాల సుధాకర్(35) మృతి చెందాడు. మంగళవారం ఉదయం బైక్ పై నిత్యవసర సరుకుల కోసం నేలకొండపల్లి కి వస్తున్నాడు.ఎంపీడీఓ కార్యాలయం సమీపంలోకి రాగానే ఒక్కసారిగా అస్వస్థత కు గురైయ్యాడు. బైక్ ను పక్కన పెట్టి ఓ దుకాణం వద్ద ఉన్న బండ పై పడుకుని అట్లనే కుప్పకూలిపోయాడు. స్థానికులు గమనించి నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రధమ చికిత్స చేశారు. అనంతరం ఖమ్మం తరలించారు.కానీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు.కాగా కొంత మంది గుండెపట్టుకుని బాధపడ్డాడని మరి కొందరు ఫిట్స్ వచ్చాయని అందుకు మృతిచెందాడని పలువురు చర్చించుకుంటున్నారు. మృతుడు మండలం లోని రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో టీఎస్ఈబీ లో ఎలక్ట్రీషియన్ గా చేస్తున్నాడు.మృతుడు కు భార్య,11 నెలల పాప ఉన్నారు. మృతదేహం విద్యుత్ శాఖ ఏఈలు కె రామారావు, బాలాజీ,విద్యుత్ సంస్థ ఉద్యోగులు, కార్మికులు ప్రైవేటు ఎలక్ట్రీషియన్ లు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సమాజంలో ఉన్నతులుగా ఎదగాలి...

**కూసుమంచి సూర్య మేజర్...**



ప్రతీ విద్యార్థి లక్ష్య సాధనతో, ఏకగ్రతతో చదివి, సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సమావేశం అధ్యక్షులు వెంకటరెడ్డి ఆకాక్షించారు .మంగళవారం ఈశ్వరమాదారం హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ,తరగతిలో మంచి మార్కులతో పాస్ అవ్వాలని, మీ జీవితంలో అనేక విజయాలు సాధించాలని, మంచి ప్రయోజకునిగా ,సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారై మీ తల్లిదండ్రులకు, మీకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది యాదగిరి, శ్రీనివాసరావు, శరత్ కుమార్, శ్రీను,దేవేందర్,నర్సమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న " గుత్తా "



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
మార్చి 12 రఘునాథపాలెం మండలం గత ఏడు సంవత్సరాలుగా చిమ్మపూడి గ్రామంలో ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందిస్తున్న గుత్తా వెంకటేశ్వర్లు ఈమధ్యనే మరణించిన " దాసి వీరబాబు" కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించిన చిమ్మపూడి గ్రామ ఉపసర్పంచ్, ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ కాలింగి వీరబాబు,గాడిచర్ల సత్యనారాయణ, సచ్చు వీరబాబు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది చిమ్మపూడి గ్రామంలో ఏ కార్యక్రమానికైనా సహానికైనా ముందుండే గుత్తా వెంకటేశ్వర్లు ను చిమ్మపూడి గ్రామ ప్రజలు అభినందించారు

# జీరో విద్యుత్ బిల్లుల కోసం లబ్ధిదారుల బారులు





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
బోనకల్ మండల పరిషత్ కార్యాలయంలో గృహ జ్యోతి విద్యుత్ జీరో బిల్లుల కోసం లబ్ధిదారులు దరఖాస్తుల కోసం బారులు తీరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు 200 ల లోపు యూనిట్లు వచ్చిన వారికి ఉచిత విద్యుత్ ప్రకటించింది. అయితే ప్రజా పాలన ఆరు గ్యారెంటీల గ్రామ సభలో పథకాల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. తదనంతరం గత నెల రీడింగ్ సమయంలో విద్యుత్ శాఖ అధికారులు వివరాలు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ మార్చి నెలలో జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. కొద్దిమందికే 200 యూనిట్లలోపు వారికి జీరో కరెంట్ బిల్లు రాగా అనేక మందికి రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీరో బిల్లు రానివారు కంగారు పడగొద్దని రేషన్ కార్డు ఉండి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాపాలన కౌంటర్లలో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జీరో బిల్లులు రాని పేదలు అనేక మంది లబ్ధిదారులు మండల పరిషత్ కార్యాలయాల్లో బారులు తీరారు. తెల్ల రేషన్ కార్డు, ప్రజా పాలన గ్రామసభకు సంబంధించిన జిరాక్స్, ఆధార్ కార్డులతో ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించారు. అలా దరఖాస్తు ఇచ్చిన వారందరికీ ఓటిపి వస్తుందని తద్వారా వివరాల నమోదు చేయడం జరుగుతుందని చెబుతున్నప్పటికీ ముందుగా దరఖాస్తులు ఇచ్చిన చాలామందికి అట్లాంటి ఓటీపీలు ఏమి రాకపోవడంతో లబ్ధిదారులు గందరగోళం నెలకొంది. దీంతో ఎంపీడీవో కార్యాలయానికి సోమ, మంగళవారం (రెండు) రోజులుగా వివరాల కోసం లబ్ధిదారులు బారులు తీరారు. అధికార యంత్రాంగం జీరో బిల్లు రాని వారికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలని లేకుంటే కరెంటు బిల్లు గడువు దాటే లోపు పెనాల్టీ రూపంలో మరింత అధిక బిల్లులు చెల్లించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులందరికీ న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

### –జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, –మహిళా శక్తి ప్రారంభం పట్ల హర్షం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది తమ సొంత కాళ్ళ మీద నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తెలిపారు. మంగళవారం సౌజన్య స్థానికంగా మాట్లాడుతూ.. మహిళా శక్తి పేరుతో డ్వాక్ర మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించేందుకు శ్రీకారం చుట్టడం పట్ల సౌజన్య ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే హామీలు అమలు చేయడం శుభపరిణామం అని అన్నారు. కాంగ్రెస్ అంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నైజం అని రాష్ట్రంలో మరో మారు రుజువు అయిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికి ప్రభుత్వం హామీలను అమలు చేసేందుకు శ్రమిస్తుందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా క్రాంతి పథకాలకు, గత ప్రభుత్వాలు మరుగున పడేశాయని దీంతో మహిళలు ఆర్థికంగా వెనుకబాటుకు లోనయ్యారని అన్నారు.నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో మహిళా అభివృద్ధికి ప్రత్యేకంగా మహిళలకు పథకాలను ప్రారబించడం సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా మహిళలందరీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆమె అన్నారు. మహిళా పేరు మీదనే అమలు చేస్తున్న ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా శక్తి వంటి పతకాలతో మహిళలు గౌరవంగా బతకగలుగుతున్నరని అన్నారు.

# సాంబారు గిన్నెలో పడిన చిన్నారికి మెరుగైన వైద్యం అందించండి..

### – కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్......**
ఇటీవల ప్రమాదవశాత్తు వేడి సాంబారు గిన్నెలో పడిపోయి తీవ్రంగా గాయపడిన పెరిక సింగారం గ్రామానికి చెందిన అడపాల మనోహర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఖమ్మంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈ బాలుడితో మాట్లాడి ,ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని, ఆయన వైద్యులను కోరారు. అనంతం వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ ఎల్.కిరణ్ కుమార్ ను కలిసి..వివరాలు తెలుసుకున్నారు. వైద్యశాల లోపల అంతా పరిశుభ్రంగా వుంచారని అభినందించారు. ఇలాంటి శ్రద్ధ నే కొనసాగించాలని కోరారు. ఈ ఘటన ఇటీవల జక్కపల్లి శివాలయంలో అన్నదాన కార్యక్రమంలో తోపులాట వల్లే ఈ బాలుడు సాంబారు గిన్నెలో పడి పోయినట్లు పలువురు వాపోతున్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సభ్యులు జూకూరి గోపాలరావు, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, పెరిక సింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం మంకెన వాసు, దుంపల రవి పాల్గొన్నారు.

## బాలికలు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి..




### మోడల్ స్కూల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి12 ) మోడల్ పాఠశాలలో ఆర్థిక క్రమశిక్షణ,పొదుపు చిన్నతనంలో అలవర్చుకోవాలని కారేపల్లి ఎస్బీఐ మేనేజర్ గౌరవ్ సుక్లా అన్నారు. మంగళవారం కారేపల్లి లోని తెలంగాణ మోడల్ స్కూల్లో బాలికా సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్బీఐ మేనేజర్ మాట్లాడుతూ మహిళలు పొదుపు సంఘాలతో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న రుణాలతో మహిళలు ఎంతో అభివృద్ధి సాధిస్తున్నారు. బ్యాంకుల ద్వారా విద్యారుణాలు,ఆర్థిక ఎదుగుదలకో ఉపయోగపడే అనేక రుణాలు అందిస్తున్నాయన్నారు. బ్యాంకులను సద్వినియోగం చేసుకోవటం ద్వారా అనేక ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రభాకర్, బాలిక సాధికారిత సంఘం అధ్యక్షులు ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్, కన్వీనర్ కే.అర్చన, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, సభ్యులు రాంప్రసాద్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి12 )రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన కారేపల్లి మండలం పోలంపల్లిలో చోటుచేసుకుంది. కారేపల్లి పోలీసుల కధనం ప్రకారం... పోలంపల్లికి చెందిన తేజావత్ రవికుమార్(35) సోమవారం తన ఇద్దరు కుమారులైన తేజావత్ మోక్షిత్, తేజావత్ భార్గవ్ లను ఖమ్మంలోని ఓ ప్రయివేటు స్కూల్ హాస్టల్లో దింపి తిరిగి రాత్రి సమయంలో మోటర్ సైకిల్ పై పోలంపల్లివస్తుండగా ఆల్యాతండా సమీపంలోని మూలమలుపువద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి మోటర్ సైకిల్ అదుపుతప్పి పక్కనే ఉన్న ప్రహారి గోడను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయాలైన రవికుమార్‌ను ఖమ్మం అసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు.మృతుని భార్య తేజావత్ జ్యోతి పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనాధికార పశువుల బందెల దొడ్డి

### ప్రయివేటు వ్యక్తులకు ఆదాయ వనరుగా మార్చుకున్న బందెల దొడ్డి..

### పశువులను అక్రమంగా బంధించి దందా చేస్తున్నారు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి12)మండల రేలకాయలపల్లి గ్రామపంచాయతీలో అనాధికార వ్యక్తులు బందెల దొడ్డి నడుపుతూ దోచుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి కనుసన్నలలోనే బందెలదొడ్డి నడుస్తుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అనాధికార వ్యక్తు ఆధీనంలోని బందెల దొడ్డిలో పశువులు బందిస్తే సంబంధిత రైతులు వచ్చి వాటిని విడిపించుకోవటానికి ఒకదానికి రూ.600 ఫీజు చెల్లించాలి.బాధిత రైతులు చెల్లించిన పైకంలో పశువులను తొలుకవచ్చి దొడ్డిలో వేసివారికి సగం,ప్రైవేట్ వ్యక్తుల దొడ్డి అధీనంలో ఉన్నవారి సగం పైకం తీసుకుంటూ దందాను సాగిస్తున్నారు. వేసవీ కాలం కావటంతో చాలా మంది తమ పశువులను మేత కోసం వదిలిపెడుతున్నారు.ఇదే అదునుగామేతకు వస్తున్న పశువుల పక్కన వాటి యాజమాని లేకుంటే చాలు ఆ పశువులను కొందరు తోలుకవెళ్ళి బందెల దొడ్డిలో వేస్తున్నారు. వీధులలో ఉన్న పశువులను సైతం తొలుకెళ్ళి బందెల దొడ్డిలో వేస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బందెల దొడ్డిలో ఉన్న పశువులను విడిపించటానికి రోజుకు కొంత చొప్పున సొమ్ము ప్రయివేటు వ్యక్తులకు సమర్పించుకోవల్సి వస్తుంది.ప్రభుత్వ బందెల దొడ్డిలో బంది అయిన పశువును విడిపించటానికి వాటి యాజమాని కట్టిన పైకంకు రశీదు ఇవ్వాలి,కాని ఇక్కడ రశీదు ఇవ్వరు.రశీదు కావాలంటే అదనంగా పైకం ఇవ్వాలంటూ బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనికి సంబంధించి బాజుమల్లాయిగూడెం గూడెంకు చెందిన మద్దెల నాగయ్య కారేపల్లి ఎంపీడీవో జీ.సురేందర్‌కు వినతిపత్రం అంధజేశారు. అక్రమంగా బందెల దొడ్డిలో పెట్టటమే కాకుండా దానికి విడిపించటానికి చెల్లించే పైకంకు రశీదు ఇవ్వటం లేదని పిర్యాదులో పేర్కొన్నారు.బందెల దొడ్డి నిర్వాహణపై విచారణ చేసి చర్యలు బాధ్యులైన కార్యదర్శి,ప్రయివేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.

## విద్యార్థులకు చంద్రు పౌండేషన్ పరీక్షా ప్యాడ్ల పంపిణి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి12) మండలం గేటుకారేపల్లి హైస్కూల్ పదోతరగతి విద్యార్థులకు చంద్రు పౌండేషన్ పరీక్ష సామాగ్రిని పంపిణి చేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చంద్రు పౌండేషన్ చైర్మన్ భూక్యా వీరన్న చేతుల మీదిగా పరీక్ష ప్యాందు పెన్నులు,స్కేళ్లు అందజేశారు.పదోతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులు ప్రోత్సహక బహుమతులు అందజేయనున్నట్లు పౌండేషన్ చైర్మన్ వీరన్న తెలిపారు. విద్యార్థులకు పౌండేషన్ సాయం చేయటాన్ని గ్రామస్తులు అభినందించారు.ఈకార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు భూక్యా మంగిత్యా, భూక్యా గణేష్, రమేష్,వినోద్, రవి, హెచ్ఎం అదినారాణ,ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్,అనంద్,సుజాత

## కల్లూరులో ఫ్లాగ్ మార్చ్

**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (12) :**

డివిజన్ పరిధిలో శాంతి భద్రతల దృష్ట్యా సీఐఎస్ఎఫ్ 90 మంది పోలీస్ బలగాలతో టీటీడీ కళ్యాణం మండపం నుండి ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు కల్లూరు ఎస్సై షాకీర్, పెనుబల్లి ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దృష్ట్యా గ్రామాలలో ఎవరు ఎటువంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడకుండా మండల ప్రజల ఆత్మస్థైర్యం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు.



కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## కుమారుడి పెళ్లికి రావాలని రేణుకా చౌదరికి నామ ఆహ్వానం



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ - శేష మన్నో జ్యోతి వివాహా మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆశీస్సులు అందించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం హైదరాబాద్ లోని స్వగృహంలో రేణుకా చౌదరిని మర్యాద పూర్వకంగా కలసి, వివాహా పత్రికను అందజేసి, ఆహ్వానించారు. నామ గారి వెంట ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ కూడా ఉన్నారు.

**రేణుకా చౌదరికి శుభాకాంక్షలు**

ఇటీవల రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన రేణుకా చౌదరిని హైదరాబాద్ లోని స్వగృహంలో మంగళవారం ఎంపీ నామ నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే అందజేసి, అభినందనలు తెలిపారు.

## ఆర్యాణి సకల కళా వేదిక లో జాతీయస్థాయి కీర్తి రత్న పురస్కార పత్రం, మధుర గాన కళారత్న బిరుదును పొందిన ప్రముఖ గాయకుడు వి.వి.రెడ్డి



స్వర్ణ కంకణం అందించిన ఆర్యాణి సకల కళా వేదిక సంస్థ సభ్యులు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:** కరీంనగర్ లో జరిగిన ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ జై భారత్ 2024 అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గాయకులు వీవీ రెడ్డి కి ఆర్యాణి సకల కళా వేదిక సంస్థ సభ్యులు స్వర్ణ కంకణం చేతికి తొడిగారు . అలాగే 2024 సంవత్సరానికి గాను జై భారత్ అవార్డుతో పాటు కీర్తి రత్న పురస్కారాన్ని అందజేసి ""మధుర గాన రత్న" బిరుదును ప్రదానం చేశారు . ఈ సందర్భంగా పలువురు కరీంనగర్ కళారంగ ప్రముఖుల వి.వి.రెడ్డి ని ఘనంగా సత్కరించి కళాభినందనలను తెలియజేశారు . కళా సేవకు మరియు ప్రతిభకు ప్రోత్సాహం అందజేయడంలో భాగంగా గాన కళా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి అందించిన 2024 జై భారత్ అవార్డు తో గౌరవం దక్కిందని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమేశ్వర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాక శ్రీధర్ , సంస్థ ప్రధాన సహాయ కార్యదర్శి శ్రీమతి మణీ రాయల్ , ప్రముఖ కవి పోర్ల వేణుగోపాలరావు , పర్యావరణవేత్త పి.రవిబాబు మరియు కళా రంగ ప్రముఖులు పాల్గొన్నారు .



# పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** : స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం రాత్రి ఖమ్మం డీసీపీ (లా అండ్ ఆర్డర్) జీ.ప్రసాదరావు ఆకస్మికంగా సందర్శించారు.డీసీపీ గా బాధ్యతలు స్వీకరించిన తొలిసారి నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను తనీఖీ చేశారు.మండలం లోని పలు గ్రామాలలో వివిధ కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు.సిబ్బంది కి పలు సూచనలు,సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణ కోసం పాటు పడాలని సూచించారు.సమస్యత్మాక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెట్రోలింగ్ ను విస్తృతంగా పరచాలని అన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.




నేరాల నియంత్రణ కు ప్రజల సహాకారం కూడ చాలా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు ఉన్నారు.

## వైరాలోకామ్రేడ్ విక్రం31 వ వర్ధంతిసభ




వైరాసూర్యమేజర్ న్యూస్: సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ విక్రమ్ ఆశయాలను సాధించాలి సి వై పుల్లయ్య పిలుపు సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు

కామ్రేడ్ విక్రమ్ అన్న 31 వ వర్ధంతి సభ పార్టీ మండల కార్యదర్శి ఎల్దండి బాబు అధ్యక్షతనజరిగింది.వైరాలో మార్చి 12వ తేదీనమంగళవారం జరిగింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ,కామ్రేడ్ విక్రమ్ (మందడి సత్తిరెడ్డి ) దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్మించాడని, ఆయన ఆశయాలను సాధించుటకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. హిందూ మతోన్మాదాన్ని బాగా రెచ్చగొట్టి పార్లమెంటు ఎన్నికల్లో గద్దెనక్కటానికి రాముడుని ఎన్నికల రాముడు గా ప్రచారం చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. ఈ సభలో పార్టీ డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు, డివిజన్ నాయకులు పాశం అప్పారావు, తడకమళ్ల సీతారాములు మండల కార్యదర్శి ఎల్దండి బాబు, నాయకులు కన్నెగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:** జడ్పీ సెంటర్ పోలాస్ ప్రాంగణంలో జైశ్రీమన్నారాయణ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి మంగళాశాసనములతో...సీనియర్ పత్రికా పంపిణి దారుడు , స్వాతంత్ర సమరయోధులు . శ్రీమాన్ పోలా నాగయ్య గుప్తా , రాధ గార్ల దివ్యస్మృతితో వారి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . సుమారుగా 500 మంది పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో పోలా శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**ఖమ్మం(సూర్యబ్యూరో):-** వేంసూరు మండలం చౌడవరం గ్రామం లో 3.5 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కి అన్ని విధాలా సహకరిస్తున్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి ఖమ్మం జిల్లా మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇందిరమ్మ సొంత ఇల్లు కల నేరవేరుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలు సంతోషం గా వున్నారన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు











